SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 850 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 10-07-2026


## కూటమి పాలనలో ఏపీ అంధకారం



- ప్రజాస్వామ్యాని, రాజ్యాంగాని కాలరాస్తున చంద్రబాబు ప్రభుత్వం
- రాష్ట్రంలో నడుస్తోంది 'రూల్ ఆఫ్ లా' కాదు చంద్రబాబు రూల్ ఆఫ్ ఫియర్
- 40 ఏళ్ల ఇండస్ట్రీ అంటూ చంద్రబాబు గొప్పలు
- రాష్ట్ర అభివృద్ధిని మాత్రం ఆమడ దూరం వెనక్కి నెట్టారు

తాడేపల్లి:ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నడుస్తోంది రాజ్యాంగబద్ధమైన 'రూల్ ఆఫ్ లా' కాదని.. చంద్రబాబు, లోకేష్‌లు రుద్దిన 'రూల్ ఆఫ్ ఫియర్' అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నందమూరి లక్ష్మీ పార్వతి గారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో **మిగతా 2లో**

## దేశం కోసం ప్రాణాలర్పించిన విద్యార్థి నేతల త్యాగాలను స్మరించుకుందాం!



- దేశం కోసం ప్రాణాలర్పించిన విద్యార్థి నేతల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి, జాతీయ చైతన్యం, సేవా భావాన్ని విద్యార్థి సమాజంలో పెంపొందించాలనే లక్ష్యంతో 1949 జూలై 9న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భవించిందని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.
- ABVP ఆవిర్భావం నుంచి విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యా రంగ అభివృద్ధి, జాతీయ సమైక్యత, సామాజిక సేవ వంటి అనేక రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థి శక్తిని దేశ నిర్మాణ శక్తిగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. **మిగతా 2లో**

## భూ వివాద రహిత
# ఏపీనే లక్ష్యం

- ★ వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం
- ★ భూవివాద రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ★ రాయలసీమలో భారీ పరిశ్రమలు, హార్టికల్చర్ హబ్‌తో అభివృద్ధికి బాటలు
- ★ వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు 'జలధార' కార్యక్రమం ప్రారంభం
- ★ గడచిన రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందుతోంది
- ★ గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి. లక్షల కుటుంబాలు వారి అరాచకానికి బలయ్యాయి
- ★ నచ్చనివారిని భయపెట్టేందుకు వారి భూము గత పాలకులు 22ఏ కింద పెట్టేశారు. వివాదాలు సృష్టించి భూములు లాక్కునేందుకు ప్రయతాలు చేశారు
- ★ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరిట ఓ నల్లచట్టాని తెచ్చారు. ప్రజల ఆస్తులి కాజేసేలా భయాందోళనలు సృష్టించారు
- ★ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తేవటమే సమస్యను మరింత జటిలం చేసింది.

### గత పాలకుల పాపాలకు ప్రక్షాళన: సీఎం చంద్రబాబు
### బనగానపల్లెలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం




రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపి, ఆంధ్రప్రదేశ్‌ను భూవివాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకుల అరాచకాలు, పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయని, వారి నల్ల చట్టాలను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నామని ఆయన అనారు. నేడు నంద్యాల జిల్లా బనగానపల్లెలో నిర్వహించిన 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన ఆయన, రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లను పంపిణీ చేసి ప్రజావేదిక సభలో ప్రసంగించారు.గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక నల్ల చట్టమని, **మిగతా 2లో**

## అమెరికా ఉద్యోగాలు అమెరికన్లకే దక్కాలి


- హెచ్-1బీ వీసా దుర్వినియోగంపైం జేడీ వాన్స్ తీవ్ర హెచ్చరిక!
- వీసా మోసాలకు పాల్పడుతున వారిపై కార్మికశాఖ దర్యాప్తు ప్రారంభించిందన వాన్స్
- ప్రతిభ కలిగిన వారికోసం హెచ్-1బీ వీసాలను రూపొందించామని వెల్లడి




హెచ్-1బీ వీసా దుర్వినియోగానికి పాల్పడుతూ, నిబంధనలను ఉల్లంఘిస్తున కంపెనీలు, వ్యక్తులపై అమెరికా ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ వ్యవహారంపై అమెరికా **మిగతా 2లో**

## బహ్రెయిన్, కువైట్‌లో అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు


- 80కి పైగా ఇరాన్ లక్ష్యాలపై దాడి చేశామన అమెరికా
- పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారే సూచనలు కనిపిస్తునాయి.



పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారే సూచనలు కనిపిస్తునాయి. ఇరాన్ సైన్యం బుధవారం తెల్లవారుజామున బహ్రెయిన్, కువైట్‌లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులకు దిగింది. హార్మూజ్ జలసంధిలో నౌకలపై ఇరాన్ దాడులు చేసిందంటూ అమెరికా ఆరోపించిన సంగతి తెలిసిందే. **మిగతా 2లో**

## ఇరాన్ నను హత్య చేయాలని చూస్తోంది

- ఇరాన్ మొదటి టార్గెట్ తానేనన ట్రంప్
- 47 ఏళ్లుగా ఇరాన్ వైఖరి మారలేదన అమెరికా అధ్యక్షుడు
- ప్రస్తుత నాయకత్వం కాస్త హేతుబద్ధంగా ఉందని వ్యాఖ్య




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తనను హత్య చేసేందుకు కుట్ర పనే అవకాశం ఉందని, తాను వారి 'నంబర్-1 **మిగతా 2లో**

## స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్‌తో పూర్తి భరోసా..
# కొరియా పెట్టుబడిదారులకు లోకేశ్ హామీ


### పెట్టుబడిదారులకు '3ఎస్' విధానం రక్షణ కవచం: మంత్రి లోకేశ్

- ఈవీ రంగాన్ని విస్తరించాలని కియాకు విజ్ఞప్తి
- పెట్టుబడుల సాధన కోసం దక్షిణ కొరియాకు వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలు కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అవుతూ బిజీబిజీగా గడుపుతున్నారు.
- ఐదోరోజు పర్యటనలో భాగంగా సియోల్‌లో కియా మోటార్స్ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి సమావేశమయ్యారు.



పెట్టుబడుల సాధన కోసం దక్షిణ కొరియాకు వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలు కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అవుతూ బిజీబిజీగా గడుపుతున్నారు. ఐదోరోజు పర్యటనలో భాగంగా సియోల్‌లో కియా మోటార్స్ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో ఇంటిగ్రేటెడ్ ఈవీ, హైబ్రిడ్ వాహనాల **మిగతా 2లో**

## 'ఈ కార్యక్రమం హౌస్‌ఫుల్‌గా ఉంది. ఇది ఒక బ్లాక్‌బస్టర్.



ప్రపంచ దేశాలకు మోదీ స్ఫూర్తి..
ఆస్ట్రేలియా ప్రధాని ప్రశంస
మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరిగిన భారతీయ ప్రవాసుల కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు.

ఆ దేశ ప్రధాని ఆంథోని అల్బనీస్‌తో కలిసి మెల్ బోర్ మీట్స్ మోదీ కార్యక్రమంలో పాల్గొనారు.మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరిగిన భారతీయ ప్రవాసుల కార్యక్రమంలో **మిగతా 2లో**

## చంద్రబాబు పాత్ర లేకుండా
# నాలుగు కేసుల్లో బెయిల్ వస్తుందా?"

### బాబును నమ్ముకుంటే జనసేన మునిగినట్టే

- అతని వీడియోలే అన్నీ చెబుతాయి
- యూట్యూబర్ ప్రశ్న రావణ్ అరెస్ట్ వ్యవహారంపై మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత కొడాలి నాని మరోసారి స్పందించారు.
- ఈ కేసుతో వైఎస్సార్‌సీపీకి ఎలాంటి సంబంధం లేదని ఉద్ఘాటించిన ఆయన.. టీడీపీ, జనసేనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.



యూట్యూబర్ ప్రశ్న రావణ్ అరెస్ట్ వ్యవహారంపై మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత కొడాలి నాని మరోసారి స్పందించారు. ఈ కేసుతో వైఎస్సార్‌సీపీకి ఎలాంటి సంబంధం లేదని ఉద్ఘాటించిన ఆయన.. **మిగతా 2లో**

## అక్రమ కేసులకు భయపడేది లేదు




- కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు ఎట్టపరిస్థితుల్లో భయపడేది లేదని వైఎస్సార్సీపీ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.
- వైఎస్సార్సీపీ నేతలు అమరావతి రైతులను పరామర్శించడానికి వెళితే టీడీపీ నాయకులు తమపై దాడి చేశారని దానిపై పోలీసుల వద్దకు వెళితే కనీసం తమ ఫిర్యాదులను కూడా తీసుకోవడం లేదన్నారు.

కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు ఎట్టపరిస్థితుల్లో భయపడేది లేదని వైఎస్సార్సీపీ నేత మాజీ మంత్రి **మిగతా 2లో**

## దేశంలోనే రికార్డు స్థాయిలో
# ధాన్యం సేకరణ

- సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా రైతులు, రైస్ మిల్లర్ల మధ్య సమన్వయంతో కొనుగోలు
- రానున్న సీజన్‌లో ఎల్ నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పిస్తున్నాం
- రూ.31 వేల కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుతో 11.53 లక్షల మంది రైతులకు 24 గంటల్లో 95 శాతం చెల్లింపులు
- రాష్ట్రంలో రైతులకు నమ్మకం, భరోసా కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తోందని ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.
- స్థానిక గేట్ వే హోటల్ లో రెండేళ్లలో ధాన్యం సేకరణ ప్రగతి సమీక్ష సమావేశం పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

### రైతులకు మరింత వేగవంతమైన సేవలే లక్ష్యం
### 24 గంటల్లోనే వారి ఖాతాల్లో జమ చేయడం చారిత్రక విజయం



స్థానిక గేట్ వే హోటల్ లో రెండేళ్లలో ధాన్యం సేకరణ ప్రగతి సమీక్ష సమావేశం పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం సేకరణ చేపట్టామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 42 లక్షల **మిగతా 2లో**

## పరిహారం ఇవ్వకుండా మత్స్యకారుల కుటుంబాలను వేధించిన వైసీపీ



- గత ప్రభుత్వ పెండింగ్ బకాయిలైన రూ.13.05 కోట్లను అధికారంలోకి రాగానే చెల్లించాం
- వైసీపీ హయాంలో మత్స్యకారులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారు
- విశాఖ తీరంలో గల్లంతైన మత్స్యకారుల కోసం యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాం

మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో **మిగతా 2లో**

# కర్నూలు విమానాశ్రయ అభివృద్ధి, భద్రతా ప్రమాణాలపై
# 'ఎయిర్‌ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ' ఉన్నత స్థాయి సమీక్ష

**పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి (డి.ఆర్.ఓ) వెంకటనారాయణమ్మ**

**విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణ, అత్యవసర వైద్య సదుపాయాలపై సానుకూల స్పందన**





కర్నూలు, (సీమకిరణం న్యూస్): జులై 9 : కర్నూలు విమానాశ్రయ (ఓర్వకల్లు) పరిసరాల పర్యావరణ పరిరక్షణ, భద్రతా ప్రమాణాల మెరుగుదల మరియు మౌలిక వసతుల కల్పనపై గురువారం కలెక్టరేట్ సభాభవనంలో "ఎయిర్‌ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కమిటీ" సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి (డి.ఆర్.ఓ) వెంకట నారాయణమ్మ పాల్గొని, విమానాశ్రయ అధికారులతో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా విమానాశ్రయ ప్రతినిధులు పలు కీలక విజ్ఞప్తులను డిఆర్ఓ దృష్టికి తీసుకువచ్చారు. రక్షణ చర్యల కొరకు భూసేకరణ: అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా 'క్రాష్ గేట్-10' ద్వారా క్రాస్ ఫైర్ టెండర్ (సి ఎఫ్ టి) ఫైర్ ఇంజన్ సులువుగా కదిలేందుకు అదనంగా 3 ఎకరాల భూమి అవసరమని ఎయిర్‌పోర్ట్ అధికారులు కోరారు. దీనితో పాటు విమానాశ్రయ విస్తరణకు సంబంధించి మరో 38.5 ఎకరాల భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని విన్నవించారు.వ్యర్థాల నిర్వహణ యార్డు : డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఐ+జూ) నిబంధనల ప్రకారం.. తనిఖీ అనంతరం సూచించిన వేస్ట్ డిస్పోజల్ యార్డ్ నిర్మాణానికి భూమిని గుర్తించినప్పటికీ, ఇంకా భూమి బదిలీ ప్రక్రియ పూర్తి కాలేదని అధికారులు డిఆర్ఓ దృష్టికి తెచ్చారు.పర్యావరణం - కాలుష్య నియంత్రణ: ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఓపెన్ బ్లాస్టింగ్ కారణంగా విపరీతంగా దుమ్ము, ధూళి చేరుతోందని, దీనివల్ల విమానాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు 'జంగిల్ క్లియరెన్స్' (పొదలు, పిచ్చిమొక్కల తొలగింపు) చేపట్టాలని కోరారు.నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు: కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నిబంధన (ఎస్ ఓ 988) ప్రకారం విమానాశ్రయ పరిధికి అత్యంత సమీపంలో ఎత్తైన చెట్లు పెంచడం గానీ, నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం గానీ చేయకూడదని.. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అత్యవసర వైద్య, అగ్నిమాపక సదుపాయాలు: విమానాశ్రయంలో ప్రయాణికులకు తక్షణ అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక అంబులెన్స్‌ను కేటాయించాలని, ప్రమాదాల నివారణకు జిల్లా అగ్నిమాపక శాఖ నుండి డొమెస్టిక్ ఫైర్ టెండర్ సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎయిర్‌పోర్ట్ ప్రతినిధులు కోరిన అన్ని అంశాలపై డి ఆర్ ఓ సానుకూలంగా స్పందించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో కర్నూలు ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు ఎయిర్‌పోర్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు పరిరక్షణే లక్ష్యం
# ఎస్ఐఆర్ సర్వేలో వేగం పెంచాలి మెట్టు





కనేకల్ (సీమకిరణం న్యూస్): జులై 9 : పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తిస్తాం ఎల్లప్పుడూ అండగా ఉంటాం మరో నాలుగు రోజులే గడువు, బీఎల్వోలు, నాయకులు సమన్వయంతో పని పూర్తి చేయాలని మెట్టు విశ్వనాథ పిలుపునిచ్చారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కనేకల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను తప్పకుండా గుర్తిస్తామని, వారి వెంట ఎల్లప్పుడూ ఉంటూ కలిసి నడుస్తామని హామీ ఇచ్చారు.రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి,మండల కన్వీనర్,టౌన్ కన్వీనర్, బీఎల్ఏలు, మండల నాయకులతో కలిసి పలు బూత్‌లను సందర్శించి సర్వే పురోగతిని సమీక్షించారు. ప్రతి బూత్‌లో ఎంత మేర పని పూర్తయిందో తెలుసుకుని, బీఎల్వోలతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.సర్వేలో మరణించిన ఓటర్ల వివరాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల సమాచారం కచ్చితంగా నమోదు చేయాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా నష్టపోకుండా అధికారులు, బీఎల్వోలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైనదని, ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు కూడా అవగాహన కల్పించి వారి వివరాలను సకాలంలో నమోదు చేయాలని కోరారు.సర్వే పూర్తి చేసేందుకు మరో నాలుగు రోజుల మాత్రమే గడువు ఉన్నందున ప్రతి నాయకుడు దీనిని సొంత బాధ్యతగా తీసుకుని బీఎల్వోలకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరును కాపాడే బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్,టౌన్ కన్వీనర్,బూత్ అబ్జర్వర్లు, బీఎల్ఏలు, బీఎల్వోలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 22ఏ సంకెళ్లు తెంచిన ప్రభుత్వం... గుటుపల్లి రైతుల ఆనందం

**2,074 ఎకరాలకు విముక్తి..**

**897 మంది రైతాంగానికి ఊరట**

**బనగానపల్లెలోని 101 ఎకరాలకూ మోక్షం**

**తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తి చేయించిన సీఎం చంద్రబాబు**

**22ఏ జాబితా తొలగింపు ఉత్తర్వులను రైతులకు అందించిన ముఖ్యమంత్రి**







బనగానపల్లె, (సీమకిరణం న్యూస్): జూలై 9 :- నంద్యాల పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వందలాది రైతులకు ఊరట కలిగించారు. వేలాది ఎకరాలను 22-ఏ నుంచి విముక్తి కలిగించారు. అలాగే మరో 100 ఎకరాలను చుక్కల భూమి జాబితా నుంచి తప్పించారు. మూడు నెలల క్రితం తన దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరించాలని గతంలోనే అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు.. రాష్ట్ర స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను చేపట్టారు. నంద్యాల పర్యటనలో భాగంగా జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన ప్రక్రియను దగ్గరుండి చేయించి.. చిక్కుల్లో ఉన్న భూములకు విముక్తి కల్పించి... రైతుల జీవితాల్లో వెలుగులు నింపారు. సీఎం చంద్రబాబు గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లెలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. ఈ పర్యటన సందర్భంగా మూడు నెలల క్రితం డోన్ పర్యటనలో తనను కలిసిన బేతంచర్ల మండలం గుటుపల్లి గ్రామ రైతులను బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించుకున్నారు. ఈ ఏడాది మార్చి 9వ తేదీన డోన్ పర్యటన సందర్భంగా గుటుపల్లి రైతులు సీఎం చంద్రబాబును కలిసి తమకు చెందిన భూములను 22-ఏ జాబితాలో కలిపారని... వాటికి విముక్తి కల్పించాలని కోరారు. మూడు నెలల క్రితం తాను స్వీకరించిన అర్జీని పరిశీలించి పరిష్కరించమని ఆదేశించానని.. ఈ మేరకు రాష్ట్ర స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను చేపట్టామని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన బేతంచర్ల రైతులతో ముఖ్యమంత్రి చెప్పారు. సదురు భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించే ప్రక్రియ ఎంత వరకు వచ్చిందని ముఖ్యమంత్రి జిల్లా రిజిస్ట్రార్‌ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ నుంచి తనకు అధికారిక తొలగింపు ఉత్తర్వులు ఇంకా అందకపోవడంతో ఆన్‌లైన్ తొలగింపు ప్రక్రియ ప్రారంభం కాలేదని జిల్లా రిజిస్ట్రార్ వివరించారు. దీంతో ముఖ్యమంత్రి సమక్షంలో జిల్లా కలెక్టర్ తొలగింపు ఉత్తర్వులను జిల్లా రిజిస్ట్రార్‌కు అందజేశారు... వాటిని స్వీకరించిన జిల్లా రిజిస్ట్రార్ త్వరలోనే ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రికి చెప్పారు. త్వరలో కాదు ఇప్పుడే పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు రావడంతో అక్కడిక్కడే జిల్లా రిజిస్ట్రార్ సంబంధిత భూములను 22ఏ నుంచి తొలగించారు. దీంతోపాటు.. మరో అర్జీని క్లియర్ చేశారు. బనగానపల్లెకు చెందిన 101 ఎకరాలను కూడా చుక్కల భూమి జాబితా నుంచి జిల్లా రిజిస్ట్రార్ తప్పించారు. ఈ భూములకు విముక్తి కలగడంతో బేతంచర్ల మండలం గుటుపల్లి గ్రామానికి చెందిన 897 మంది రైతులకు ఊరట లభించింది. ఈ రైతులకు చెందిన 2,074 ఎకరాలు 22-ఏ నుంచి విముక్తి పొందాయి. అలాగే బనగానపల్లెకు చెందిన 23 మంది రైతుల 101 ఎకరాల చుక్కల భూములను నిషేధిత జాబితా నుంచి బయటపడ్డాయి. ఈ మేరకు సదురు భూములను 22-ఏ నుంచి విముక్తి కల్పించామన్న ఉత్తర్వులను ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు అందించారు. తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయ భూముల్ని వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా 22ఏ జాబితాలో చేర్చడంతో వ్యవసాయ రుణాలు పొందలేక, రిజిస్ట్రేషన్లు చేయించుకోలేక, ఇతర భూ లావాదేవీలు నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని రైతులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. తమ సమస్య ఇంత త్వరగా పరిష్కారం అవుతుందని తాము ఊహించలేదని... అది స్వయంగా ముఖ్యమంత్రి ఈ తరహాలో చొరవ చూపుతారని తాము ఊహించ లేదని రైతులు చెప్పారు. తమ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఈ సందర్భంగా రైతులకు సీఎం చంద్రబాబు వివరించారు.

## దశాబ్దాల తరబడి పెండింగులో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం

బేతంచర్ల భూముల తరహాలోనే రాష్ట్రంలో మరిన్ని భూ వివాదాలకు కూటమి ప్రభుత్వం చెక్ పెడుతోంది. ఇప్పటికే తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుంది గ్రామాల్లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపింది. ఇప్పుడు బేతంచర్ల మండలం గుటుపల్లి రైతులకు కూడా అదే తరహాలో ప్రభుత్వం న్యాయం చేసింది. రీ సర్వే పేరుతో భూములను గత ప్రభుత్వం 22-ఏలో చేర్చి రైతులకు తెచ్చిపెట్టిన ఇబ్బందులను ప్రజాప్రభుత్వం తొలగిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటోన్న నిర్ణయాలతో 22ఏ నుంచి లక్షలాది ఎకరాలకు విముక్తి కలిగి... వేలాదిమంది రైతుల కళ్లలో సంతోషాన్ని నింపుతోంది. 2019-24 మధ్యనున్న ప్రభుత్వం చేసిన నిర్వాకంతో భూమి తమ పేరుమీదే ఉన్నా దానిని అమ్ముకోలేక, అవసరమైన సమయంలో రుణాలు పొందలేక రైతులు ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఇలా ఉన్న సమస్యల్లో అత్యధిక శాతం గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ఉత్పన్నమైనవే. అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి రెవెన్యూ ప్రక్షాళన మీద దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం.. దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటోంది. గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలను కొత్తవి ముద్రించి ఇవ్వడంతోపాటు... సుదీర్ఘ కాలం పెండింగులో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తోంది. అన్ని రకాల పరిశీలనలు జరిపించి నిషేధిత 22-ఏ జాబితాలో చిక్కుకున్న భూముల్ని విముక్తి చేస్తూ ప్రభుత్వం రైతులకు ప్రయోజనం కల్పిస్తోంది.

# ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం

- **2027 మార్చికి 72 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు**
- **వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నల్లచట్టమే**
- **పాస్ పుస్తకాలు, సర్వేరాళ్లపై ఫోటోల పిచ్చిని రాజముద్రతో తుడిచేశాం**
- **పురాణాల్ని దూషించి, పాకిస్తాన్‌ను సమర్థించిన రావణ్‌కు వైసీపీ ఆర్థిక సాయం**
- **ఓట్ల కోసం తండ్రి సమాధికి పూజలు చేస్తూ, బతికి ఉన్న తల్లికి ఆస్తి ఇవ్వక క్షోభ పెడుతున్నారు**
- **బనగానపల్లె మీ భూమి మీహక్కు బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**







బనగానపల్లె, (సీమకిరణం న్యూస్): జూలై 09: ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం ఉండేలా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ.. "గడచిన రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందుతోంది. గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి. లక్షల కుటుంబాలు వారి అరాచకానికి బలి అయ్యాయి. నచ్చని వారిని భయపెట్టేందుకు వారి భూముల్ని గత పాలకులు 22ఏ కింద చేర్చారు. వివాదాలు సృష్టించి భూములు లాక్కునేందుకు ప్రయత్నాలు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరిట ఓ నల్ల చట్టాన్ని తెచ్చారు. ప్రజల ఆస్తుల్ని కాజేసేలా భయాందోళనలు సృష్టించారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తేవటమే సమస్యను మరింత జఠిలం చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేశాం. భూ వివాదాల పరిష్కారానికి దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. గత పాలకులు ప్రజల భూమి పత్రాలపైన, సర్వే రాళ్లపైనా ఫోటోలు ముద్రించుకున్నారు. ఆ ఫోటోల పిచ్చిని తుడిచేసేందుకు రాజ ముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేస్తున్నాం. కట్టుదిట్టమైన భద్రతా ఫీచర్లను పెట్టి తప్పులు లేకుండా రైతులు, భూ యజమానులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. ఇదో ఉద్యమంగా, పవిత్రమైన కార్యక్రమంగా చేపట్టి భూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నాం. 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70.,605 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేస్తాం. ఏపీని ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. విలేజ్ ఇనామ్ భూములను కూడా 22ఏలో పెట్టేశారు. వీటిని 1971 గ్రామాల్లో రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేశాం. ఆటో మ్యూటేషన్ ద్వారా వారసత్వ ఆస్తుల్ని సంబంధిత వ్యక్తులకు చెందేలా చేస్తున్నాం. తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరులోని వట్టి చెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుందిలో చాలా ఏళ్లుగా ఉన్న భూ వివాదాలను పరిష్కరించాం.డోన్ నియోజకవర్గంలో ఉన్న 2074 ఎకరాల వక్ఫ్ భూముల్ని కూడా 22ఏలో గత పాలకులు పెట్టారు. ఆ భూముల్ని 22ఏ జాబితా నుంచి తొలగించి రైతుల సమస్యల్ని పరిష్కరించాం." అని సీఎం అన్నారు.

## వారు రాసింది రక్త చరిత్ర- మాది అభివృద్ధి సంకల్పం

"రాష్ట్రవ్యాప్తంగా భూసమస్యల్ని పరిష్కరించటంతో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి పనిచేస్తున్నాం. రాయలసీమ ముఖ చిత్రాన్ని మారుస్తున్నాం. కడప స్టీల్ ప్లాంట్, హీరో మోటార్స్, అమ్కో డిఫెన్సు ఫైటర్ జెట్ ప్లాంట్ ఏర్పాటు అవుతోంది. డిఫెన్సు, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తదితర రంగాల్లో ప్రాజెక్టులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. రాయలసీమలో తయారైన ఎన్ ఫీల్డ్ బుల్లెట్ లు దేశమంతా తిరుగుతాయి. రూ.40 వేల కోట్లు ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమ హార్టీ కల్చర్ హబ్ గా మారుతుంది.నగరాలు, పట్టణాల కంటే కడప జిల్లా లింగాల వంటి ప్రాంతాల్లోనే తలసరి ఆదాయం ఎక్కువ ఉంది. నంద్యాలలోనూ హార్టికల్చర్ అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సీజన్ లో 22 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే జలధార కార్యక్రమాన్ని కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాం. నంద్యాల జిల్లాలో 18 కిలోమీటర్ల ఫీడర్ ఛానల్, చెక్ డ్యామ్ లు నిర్మించిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు. వర్షపు నీటిని భూగర్భజలాలుగా మార్చుకుంటే నీటి భద్రత సాధ్యం అవుతుంది. రాయలసీమలో వారు రక్త చరిత్ర రాస్తే మేం అభివృద్ధి సంకల్పం చేస్తున్నాం. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించటమే లక్ష్యంగా కూటమి ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది.ప్రజలకు అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలు, సేవలపై ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకుని దానికి అనుగుణంగా పనితీరు మెరుగు పర్చుకుంటున్నాం. ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించటమే ప్రభుత్వ లక్ష్యం. బాగా పనిచేసిన అధికారులను అభినందిస్తున్నాను. రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తున్నాం. ఎవరు అఘాయిత్యానికి పాల్పడినా అదే వారికి చివరి రోజు అవుతుంది. రాష్ట్రంలో అత్యుత్తమ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసి మెరుగైన విద్య, జీవన ప్రమాణాలు అందించాలని ఆలోచన చేస్తున్నాం." అని సీఎం స్పష్టం చేశారు.

## హే రామ్ అంటూ రావణుడికి సమర్థనా?

"కుట్రలు కుతంత్రాలతో కులం, మతం, ప్రాంతం, వర్గాలతో సమాజాన్ని విడగొట్టాలని గొడ్డలి పార్టీ ప్రయత్నం చేస్తోంది. గంజాయి బ్యాచ్ ను, బ్లేడ్ బ్యాచ్ లను, రౌడీయిజాన్ని వైసీపీ ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో విధ్వంసం చేస్తోంది. అంతర్వేది రథం దగ్ధం, దుర్గమ్మ గుడిలో వెండి సింహాల చోరీ, రామతీర్థంలో రాముడి విగ్రహం ధ్వంసం చేసినా గత పాలకులు నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గత పాలకులు తిరుపతి వెంకన్న ప్రసాదాన్ని కల్తీ చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీశారు. ఇలాంటి ఘోరాలు చాలా చేశారు. ఇలాంటి వాటిని ప్రక్షాళన చేస్తున్నాం. రెండు రోజుల క్రితం ఆదోనిలో శివాలయంలోని దీపంలో ఓ దుర్మార్గుడు సిగరెట్ వెలిగించి అపచారం చేశాడు. వెంటనే కేసు పెట్టి నిందితుడ్ని అరెస్టు చేశాం. మత విద్వేషాలు రగిలించేలా ఎవరు దుశ్చర్యకు పాల్పడినా కూటమి ప్రభుత్వం క్షమించదు. సామాజిక మాధ్యమాల్లో కొందరు దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. రావణ్ అనే వ్యక్తి పురాణాల్ని దూషిస్తాడు, మన రాముడిని, సీతపై నీచంగా మాట్లాడతాడు. తీవ్రవాదాన్ని , పాకిస్తాన్ ను సమర్థిస్తాడు. అలాంటి వారికి గొడ్డలి పార్టీ ఆర్థిక సాయం అందిస్తుంది. ఎంతటి బరితెగింపు ఇది. ప్రజలు దీనిని గుర్తించాలి. వారి పోకడలు ఏమిటో తెలుసుకోవాలి. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తినే దూషిస్తున్న వారికి సామాన్య ప్రజలు ఏం లెక్క. తిరుమలకు వెళ్లి డిక్లరేషన్ ఇమ్మంటే వాటిని తిరస్కరించి అపచారం చేశారు. నేను చర్చికి వెళ్లినా, మసీదుకు వెళ్లినా అక్కడి మతాచారాలను గౌరవిస్తాను. హే రామ్ అంటూ రావణుడ్ని ప్రోత్సహిస్తున్న వ్యక్తులను ఏమనాలో తెలీడం లేదు. కాలజ్ఞానం రాసిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కూడా ఇలాంటి వింతలు విచిత్రాలు జరుగుతాయని చెప్పారు. మతవిద్వేషాలు ఎవరు రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా చూస్తూ ఊరుకోం. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి వైసీపీకి చెందిన వాడే అని తెలిసి తోక ముడిచారు. ఓట్లు కోసం తండ్రికి పూజలు చేస్తున్నాడు. బ్రతికి ఉన్న తల్లికి మాత్రం ఆస్తి ఇవ్వకుండా క్షోభ పెడుతున్నాడు. ఇలాంటి వ్యక్తులు మన సమాజానికి అవసరమా. తల్లికి గౌరవం ఇవ్వని వ్యక్తులు మనకు ఎందుకు?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అనంతరం బహిరంగ సభా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. వెదురుతో తయారు చేసిన ఆభరణాలను సీఎం ఆసక్తిగా పరిశీలించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను స్వయం బ్రాండ్ పేరిట మార్కెటింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూఖ్, ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## 25 లక్షలకుమించి ఉద్దేశపూర్వక డిఫాల్టర్లపై ఉక్కుపాదం



బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ సూచనఉద్దేశ పూర్వక ఎగవేతదారులకు రిజర్వు బ్యాంక్ మరో షాకిచ్చింది. ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న సెంట్రల్ బ్యాంక్ తాజాగా.. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు రూ.25 లక్షలు అంతకంటే ఎక్కువ మొత్తంలో ఉన్న అన్ని నిరర్థక ఆస్తుల ఖాతాల్లో ఉద్దేశ పూర్వక ఎగవేతదారుల అంశాన్ని పరిశీలించాలని మంగళవారం ప్రత్యేక సూచనలు చేసింది. ప్రస్తుతం రుణాలను తీసుకున్న వారు తిరిగి చెల్లింపులు జరపలేకపోతే వారిని ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా ప్రకటించడం జరుగుతున్నది.రూ.25 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ రుణం తీసుకొని ఎగ్గొట్టిన వారు లేదా వీరికి గ్యారెంటీగా ఉన్నవారు కూడా విల్‌ఫుల్ డిఫాల్టర్‌గా గుర్తించనున్నారు. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల్లో ఉన్న అన్ని నిరర్థక ఆస్తుల ఖాతాలకు సంబంధించి తిరిగి రుణాలు ఆరు నెలల్లో చెల్లింపులు జరపకపోనటువంటి ఖాతాలను విల్‌ఫుల్ డిఫాల్టర్‌గా గుర్తించనున్నారు. వీటిని గుర్తించేటప్పుడు అంతర్గతంగా పరిశీలించిన తర్వాతనే ఆ ఖాతాలను ఎన్‌పీఏగా ప్రకటిస్తారు.

## లాభాల్లో దేశీయ సూచీలు 285 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్




రెండ్రోజులుగా తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్న దేశీయ సూచీలు బుధవారం లాభాల బాటపట్టాయి. కంపెనీలు ప్రకటిస్తున్న ఫలితాలు ఆశాజనకంగా ఉండడంతో మదుపర్లు అమ్మకాలపై ఆసక్తి చూపించారు. దీంతో సోమ, మంగళవారాల్లో ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ సూచీలు బుధవారం లాభాలను కళ్లజూశాయి.మీ వివాహ కలను నెరవేర్చుకోడానికి 40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న కాకతీయ మ్యారేజెస్ లో ఇప్పుడు ప్రీమియం మెంబర్షిప్ ఉచితం.రెండ్రోజులుగా తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్న దేశీయ సూచీలు బుధవారం లాభాల బాటపట్టాయి. కంపెనీలు ప్రకటిస్తున్న ఫలితాలు ఆశాజనకంగా ఉండడంతో మదుపర్లు అమ్మకాలపై ఆసక్తి చూపించారు. దీంతో సోమ, మంగళవారాల్లో ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ సూచీలు బుధవారం లాభాలను కళ్లజూశాయి. రోజంతా లాభాల్లోనే కదలాడిన సెన్సెక్స్ 285 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. నిఫ్టీ 93 పాయింట్లు ఎగబాకింది.మంగళవారం ముగింపు (81, 455)తో పోల్చుకుంటే దాదాపు 200 పాయింట్ల లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో దాదాపు 400 పాయింట్లకు పైగా లాభపడి 81, 828 వద్ద ఇంట్రాడే హైని టచ్ చేసింది. చివరకు 285 పాయింట్ల లాభంతో 81, 741 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా అదే బాటలో పయనించింది. ఒక దశలో 140 పాయింట్లకు పైగా లాభపడింది. చివరకు 93 పాయింట్ల లాభంతో 24, 951 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో గ్రాన్యుయల్స్ ఇండియా, టాటా కమ్యూనికేషన్, ట్రెంట్, ఎస్ఆర్ఎఫ్ షేర్లు లాభాలు ఆర్జించాయి. ఇండియా మార్ట్, బిర్లా సాఫ్ట్, ఇండస్ టవర్స్, జేకే సిమెంట్ షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 367 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 54 పాయింట్లు ఎగబాకింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.72గా ఉంది.

## మీ వైఫై స్పీడ్ తక్కువుగా ఉందా.? ఇలా చేయండి పరిమితిలేని వేగాన్ని పొందండి




మీ స్మార్ట్ ఫోన్, టాబ్లెట్, స్మార్ట్ టీవీ ఇలా అనేక వాటి వినియోగంలో ఇంటర్నెట్ అవసరాన్ని పరిగణనలోకి తీసుకుంటే, వైఫై ఉపయోగం చాలా పెరిగింది.ప్రతి పరికరానికి సజావుగా పనిచేయడానికి వేగవంతమైన ఇంటర్నెట్ అవసరం. చాలా సార్లు వైఫై సరిగ్గా పని చేయక లేక మరేదో కారణంగా ఇంటర్నెట్ కనెక్టివిటీ సరిగా ఉండదు. ఒక్కొక్కసారి వెబ్ సైట్ తెరవడానికి కూడా చాలా సమయం పడుతుంది. వైఫై ఇంటర్నెట్ వేగం నెమ్మదిగా మారడానికి గల కారణాలను ఓసారి తెలుసుకుందాం.వైఫై ఇంటర్నెట్ వేగం మీ నుండి రూటర్ దూరంపై కూడా ఆధారపడి ఉంటుంది. మీరు రౌటర్ నుండి ఎంత దూరంలో ఉంటే ఇంటర్నెట్ వేగం అంత తక్కువగా ఉంటుంది. దీని కారణంగా మీరు కనెక్షన్ డ్రాప్ ను ఎదుర్కోవలసి రావచ్చు. ఇది కాకుండా చాలా పరికరాలను వైఫైకి కనెక్ట్ చేయడం రూటర్ పాతది కావడం వల్ల వేగం కూడా నెమ్మదిగా మారవచ్చు. మీరు అపార్ట్మెంట్ లేదా జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతంలో నివసిస్తుంటే వైఫై సిగ్నల్ లో ప్రబ్లామ్స్ ను ఎదురుకుంటారు. నెమ్మదిగా ఇంటర్నెట్ వేగం సమస్య విషయంలో మీరు రూటర్‌ను 15 సెకన్ల పాటు ఆఫ్ చేసి ఆపై దాన్ని మళ్లీ ఆన్ చేయాలి. ఇది వేగాన్ని ప్రభావితం చేయవచ్చు. వైరస్ లు మీ పరికరంలో ఇంటర్నెట్ వేగాన్ని కూడా నెమ్మదిస్తాయి. అటువంటి పరిస్థితిలో పరికరాన్ని యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌తో స్కాన్ చేయాలి. అలాగే డివైస్ ఆపరేటింగ్ సిస్టమ్, యాప్ లను ఎల్లప్పుడూ అప్డేట్ చేస్తూ ఉండండి. ఇంకా రూటర్ నుండి దూరంగా ఉన్నప్పుడు 5 బ్యాండ్ స్పీడ్‌ని ఉపయోగించడం మంచిది.పాత నెట్‌వర్క్ డ్రైవర్‌లు మీ పరికరాన్ని వైఫైకి కనెక్ట్ చేయడంలో సమస్యలను కలిగిస్తాయి. మీరు వాటిని మాన్యువల్‌గా లేదా డ్రైవర్ అప్డేటర్ సాఫ్ట్‌వేర్ సహాయంతో అప్డేట్ చేయవచ్చు. మీ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ అందించిన డిఫాల్ట్ డొమైన్ నేమ్ సిస్టమ్ (%ఐచీమీ%)ని ఇతర %ఐచీమీ% సెట్టింగ్ లకు మార్చడం ద్వారా మీరు ఇంటర్నెట్ వేగం, నెట్‌వర్క్ కనెక్టివిటీని మెరుగుపరచవచ్చు. వైఫైకి కనెక్ట్ చేయబడిన పెద్ద సంఖ్యలో పరికరాలను డిస్ కనెక్ట్ చేయడం ద్వారా కూడా మెరుగుదలను చేయవచ్చు.

## ప్రాంప్ట్' ఇంజినీర్లకు డిమాండ్.. భారీగా శాలరీ ప్యాకేజీలు

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగం ఇది. దానికి సంబంధించిన కోర్సులు చేసే వారికి ప్రస్తుతం భారీ డిమాండ్ ఉంది. ఏఐ ఆధారిత యాప్స్, సాఫ్ట్‌వేర్స్, ఛాట్ బాట్స్ తయారీకి ఆర్డర్లు వెల్లువెత్తుతున్నాయి.దీంతో ప్రముఖ ఐటీ కంపెనీలు ఏఐ నిపుణుల రిక్రూట్‌మెంట్‌ను చేపడుతున్నాయి. ప్రత్యేకించి ప్రాంప్ట్ ఇంజినీర్ జాబ్స్‌ను భర్తీ చేస్తున్నాయి. ఇంతకీ ఏమిటీ ఉద్యోగం ? దీనికి అప్లై చేసేందుకు అర్హతలు ఏమిటి ? వివరాలివీ..ఎవరు అర్హులు ?ప్రస్తుతం ప్రాంప్ట్ ఇంజినీర్లకు మంచి డిమాండ్ ఉంది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, ఆంగ్ల భాషపై పట్టు ఉన్నవారు ఈ జాబ్స్‌కు అర్హులు. ప్రాంప్ట్ ఇంజినీర్లకు తొలుత ఏడాదికి రూ. 4 లక్షల దాకా వార్షిక వేతనం లభిస్తుంది. ప్రాంప్ట్ ఇంజినీర్ జీతం సగటున ఏడాదికి రూ.8 లక్షల నుంచి రూ. 13 లక్షల దాకా ఉంటుంది. ఏఐ సర్టిఫికేషన్ మెషీన్ లెర్నింగ్ సర్టిఫికేషన్ కలిగిన ఇంజినీర్లకు దాదాపు రూ. 20 లక్షల దాకా వార్షిక వేతనం ఉంటుంది.హైదరాబాద్ కోచింగ్ సెంటర్లపై సీఎం రేవంత్ దృష్టిప్రాంప్ట్ ఇంజినీర్స్ ఏం చేస్తారు ?ప్రాంప్ట్ ఇంజినీర్లు ఏఐ నుంచి అత్యంత కచ్చితమైన, అవసరమైన సమాచారం తెలుసుకునేందుకు అడగాల్సిన ప్రశ్నలు ఏమిటో గుర్తించాల్సి ఉంటుంది. హ్యూమన్ ఇంటెంట్, ఏఐ మోడల్ ఆర్కిటెక్చర్, ట్రైనింగ్ డేటా, టోకనైజేషన్ మోడల్?పై వీరికి అవగాహన ఉండాలి. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్ఎల్‌పీ) టెక్నాలజీలోనూ స్కిల్ అవసరం. ఛాట్ జీపీటీ, గూగుల్ జెమిని, డాల్-ఈ వంటి ఏఐ మోడల్స్? గురించి తెలిసి ఉండాలి. అనలిటిక్స్ సమాచారాన్ని ప్రాంప్ట్ ఇంజినీర్లు అర్థం చేసుకోవాలి. ఏఐ ప్లాట్ ఫామ్స్ ప్రవర్తన, ప్రదర్శనను అంచనా వేసేందుకు ఇన్ పుట్స్, ఔట్ పుట్స్‌ను పర్యవేక్షిస్తుండాలి. పైథాన్ వంటి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ తెలిసి ఉండాలి.

# మైక్రోసాఫ్ట్ 365 సర్వీసుల్లో సమస్యలు రెండు వారాల్లోనే రెండోసారి సాంకేతిక సమస్య




ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. మైక్రోసాఫ్ట్ 365 సర్వీస్‌లో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు అనేక మంది సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.జులై 30 సాయంత్రం సమయంలో ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు పనిచేస్తున్నట్లు తమ సోషల్ మీడియా అకౌంట్ ద్వారా వెల్లడించింది. జులై 19 న కూడా ఈ సమస్య తలెత్తింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాలపై తీవ్ర ప్రభావం పడింది.ముఖ్యంగా విమాన సర్వీసులు రద్దు మరియు ఆలస్యంగా ప్రయాణించాయి. అయితే ఈ సమస్యను పరిష్కరించిన కొన్ని రోజుల అనంతరం మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఇదే తరహా సాంకేతిక సమస్య భవిష్యత్‌లోనూ ఎదురుకావచ్చని హెచ్చరించింది. ఇందుకు యూరోపియన్ కమిషన్ రూపొందించిన కొన్ని నిబంధనలు కారణమని ఆరోపించింది.ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ సేవలకు మరోసారి అంతరాయం కలిగింది. ఈ సమస్యపై వేదికగా స్పందించింది. వినియోగదారుల సహనానికి ధన్యవాదాలు తెలిపింది. సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామని, వీలైనంత వేగంగా చక్కదిద్దుతామని సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.మైక్రోసాఫ్ట్ ఈ పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. సమస్యపై తమకు అవగాహన ఉందని, పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు 365 స్టాటస్ అకౌంట్ కూడా వెల్లడించింది. లో అవుట్‌లుక్ సహా ఇతర అప్లికేషన్‌లకు సంబంధించిన సమస్యలపై అనేక మంది యూజర్లు ఫిర్యాదు నేపథ్యంలో సంస్థ ఈ అంతరాయన్ని గుర్తించినట్లు తెలుస్తోంది.మైక్రోసాఫ్ట్‌లో ఈనెల 19న తలెత్తిన అంతరాయం కారణంగా ప్రపంచవ్యాప్తంగా విండోస్ వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫలితంగా కంప్యూటర్లు అకస్మాత్తుగా నిలిచిపోయాయి. ఈ సమస్యను బ్లూ స్క్రీన్ ఆఫ్ ఎర్రర్‌గా పేరొన్నారు.లో అప్‌డేట్ కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. దీంతో లక్షలాది మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే అదే రోజు మైక్రోసాఫ్ట్ ఈ సమస్యను పరిష్కరించింది.మైక్రోసాఫ్ట్‌లో ఇటీవల తలెత్తిన అంతరాయం కారణంగా సుమారుగా రోజంతా అనేక సంస్థలు తమ కార్యకాలాపాలను నిర్వహించలేకపోయాయి. అనేక విమానాల రద్దు సహా ఆలస్యంగా ప్రయాణాలను ప్రారంభించాయి. మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యపై అనేక మంది సైబర్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. క్రౌడ్ స్ట్రైక్ సంస్థ మాత్రం దీనిపై వివరణ ఇచ్చింది. విండోస్‌లో కేవలం సాంకేతిక అంతరాయం మాత్రమే తలెత్తిందని.. ఎటువంటి భద్రతా మరియు సైబర్ అటాక్ కాదని స్పష్టంచేసింది.మైక్రోసాఫ్ట్ గతవారం మరో కీలక ప్రకటన చేసింది. భవిష్యత్‌లో మరోసారి క్రౌడ్‌స్ట్రైక్ తరహా అంతరాయం తలెత్తే అవకాశం ఉందని, ఆ పరిస్థితి రాకుండా నిరోధించే అవకాశం లేదని మైక్రోసాఫ్ట్ చెబుతోంది. థర్డ్ పార్టీ విక్రేతలకు కూడా కెర్నల్ వెర్షన్ పూర్తి యాక్సెస్‌ను పొందేలా కొత్త నిబంధనను యూరోపియన్ కమిషన్ తీసుకొచ్చింది.అంటే మైక్రోసాఫ్ట్ ఇంజినీర్లకు ఉండే స్థాయిలోనే క్రౌడ్ స్ట్రైక్ వంటి థర్డ్ పార్టీ సంస్థల ఇంజినీర్లకు పూర్తి యాక్సెస్ ఉంటుంది. దీంతో భవిష్యత్‌లోనూ సాంకేతిక సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇంతలోనే రెండు వారాల్లోనే రెండోసారి సాంకేతిక సమస్య తలెత్తింది.

# బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు ఈ నగరాల్లో ట్రయల్ రన్




ప్రభుత్వ సంస్థ తన బీఎస్ఎన్ఎల్ 4 నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు వేగంగా పని చేస్తోంది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ 5జీ నెట్‌వర్క్‌ను అందిస్తున్నాయి. అయినప్పటికీ బీఎస్ఎన్ఎల్ ప్రభుత్వ టెలికాం కంపెనీని మార్చగల గొప్ప ఒప్పందాన్ని పొందింది. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్..ప్రభుత్వ సంస్థ తన బీఎస్ఎన్ఎల్ 4 నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు వేగంగా పని చేస్తోంది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ 5జీ నెట్‌వర్క్‌ను అందిస్తున్నాయి. అయినప్పటికీ బీఎస్ఎన్ఎల్ ప్రభుత్వ టెలికాం కంపెనీని మార్చగల గొప్ప ఒప్పందాన్ని పొందింది. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ కంపెనీ మొబైల్ టవర్‌ను ఉపయోగించి 5 సేవ అందించనుంది. ఇది జియో, ఎయిర్‌టెల్ కంపెనీల టెన్షన్‌ని మరింత పెంచబోతోంది. అలాగే, మొబైల్ వినియోగదారులు తక్కువ ధరలో హై స్పీడ్ డేటా, కాలింగ్ సౌకర్యాన్ని పొందవచ్చని భావిస్తున్నారు.మొదట ఈ నగరాల్లో..బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి 5 సేవలను అందించడానికి సిద్ధమవుతున్న బీఎస్ఎన్ఎల్‌తో దేశీయ టెలికాం స్టార్టప్ కంపెనీ చర్చలు జరుపుతోంది. ఇందుకోసం ట్రయల్ సర్వీస్‌ను ప్రారంభించాలని కంపెనీ ప్లాన్ చేసింది. ఈ ట్రయల్ ఒకటి నుండి మూడు నెలల్లో ప్రారంభమవుతుంది. ఇది పబ్లిక్ కాని నెట్‌వర్క్‌లపై దృష్టి పెడుతుంది. ఈ ప్రాజెక్ట్ కింద బీఎస్ఎన్ఎల్ హోల్డింగ్ 700 బ్యాండ్‌ను మొదట ఉపయోగించబడుతుంది. ఈ 5 ట్రయల్ ఢిల్లీ, బెంగళూరు, చెన్నై వంటి ప్రదేశాలలో నిర్వహించనుంది.పన్ను చెల్లిస్తున్నారా? ఈ పని చేయండి..లేకుంటే డబుల్ ట్యాక్స్ఏ ప్రదేశంలో ట్రయల్‌విచారణ జరుగుతుంది5 ట్రయల్స్ నిర్వహించబడే ప్రదేశాలలో ఢిల్లీ, బెంగళూరు, చెన్నైలలోని ప్రముఖ ప్రదేశాలు ఉన్నాయి.కన్నాట్ ప్లేస్ ఢిల్లీప్రభుత్వ ఇండోర్ కార్యాలయం బెంగళూరుప్రభుత్వ కార్యాలయం బెంగళూరుసంచార్ భవన్ ఢిల్లీజేఎన్‌యూ క్యాంపస్ ఢిల్లీఐఐటీ ఢిల్లీఇండియా హాబిటాట్ సెంటర్ ఢిల్లీఎంచుకున్న ప్రదేశం గురుగ్రామ్ఐఐటీ హైదరాబాద్5 ట్రయల్‌కు బీఎస్ఎన్ఎల్ పూర్తి మద్దతును అందిస్తుంది. ఇందుకోసం స్పెక్ట్రమ్, టవర్లు, బ్యాటరీలు, విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కంపెనీ సిద్ధంగా ఉంది. వాయిస్ ఆఫ్ ఇండియన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఎంటర్‌ప్రైజెస్ ప్రకారం, పబ్లిక్ ఉపయోగం కోసం 5 ట్రయల్స్ అందించడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. ఈ విషయమై బీఎస్ఎన్ఎల్ సీఎండీతో సమావేశమైంది.

# జనగణన పట్టదా కేంద్రాన్ని నిలదీసిన సోనియాగాంధీ



దేశంలోని జనాభాను లెక్కించే ప్రక్రియ 2021లో జరగాల్సి ఉండగా, ఇంతవరకూ జనగణన ను కేంద్రం చేపట్టలేదని, అసలు ఆ ఉద్దేశమే ఉన్నట్టు కనిపించడం లేదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అన్నారు. దీంతో దేశంలో ఇతమిత్థమైన జనాభా ఎంతో తెలియకుండా పోతుందన్నారు.మీ వివాహ కలను నెరవేర్చుకోడానికి 40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న కాకతీయ మ్యారేజెస్ లో ఇప్పుడు ప్రీమియం మెంబర్షిప్ ఉచితం. దేశంలోని జనాభాను లెక్కించే ప్రక్రియ 2021లో జరగాల్సి ఉండగా, ఇంతవరకూ జనగణన ను కేంద్రం చేపట్టలేదని, అసలు ఆ ఉద్దేశమే ఉన్నట్టు కనిపించడం లేదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అన్నారు. జనాభాలెక్కల సేకరణలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యంతో దేశంలో ఇతమిత్థమైన జనాభా ఎంతో తెలియకుండా పోతుందన్నారు. దీనితో పాటు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద 12 కోట్ల మంది, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారు ఎలాంటి ప్రయోజనాలకు నోచుకోరని అన్నారు.న్యూఢిల్లీలో బుధవారంనాడు జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియాగాంధీ మాట్లాడుతూ, 2021లో జనాభాలెక్కల సేకరణ జరగాల్సి ఉన్నప్పటికీ అలాంటి ఉద్దేశం ప్రభుత్వానికి లేదని చాలా స్పష్టంగా తెలుస్తోందన్నారు. తద్వారా దేశ జనాభా ఎంతనేది తెలియకుండా పోతుందని, దీనివల్ల జాతీయ ఆహార భద్రతా చట్టం-2013 కింద ఎస్సీ, ఎస్టీలతో సహా 12 కోట్ల మందికి ఎలాంటి లబ్ధి చేకూరదన్నారు.వయనాడ్ మృతులకు సంతాపంవయనాడ్ విలయంలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు సోనియాగాంధీ సంతాపం తెలిపారు. ఇది హృదయ విదారక ఘటన అని, ఆ రాష్ట్రంలోని మన మిత్రులంతా బాధితులకు సాయం అందిస్తున్నారని చెప్పారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ వరద బాధితులకు సానుభూతి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో పాటు, నిర్వహణాలోపాలతో వరుస రైలు ప్రమాదాల్లో అనేక మంది మృత్యువాత పడుతున్నారని, బాధిత కుటుంబాల పరిస్థితి తమను కలిచివేస్తోందని అన్నారు.

### బడ్జెట్‌లో రైతులు, యువతను విస్మరించారు..

కేంద్ర బడ్జెట్ 2024-25లో రైతులు, యువత డిమాండ్లను పట్టించుకోలేదని, పలు కీలక రంగాలకు కేటాయింపుల్లో న్యాయం జరగలేదని సోనియాగాంధీ అన్నారు. నిరుద్యోగిత, ద్రవ్యోల్బణంతో కోట్లాది మంది ప్రజానీకం అతలాకుతలమవుతున్నారని, వాటి విషయం బడ్జెట్‌లో పట్టించుకోలేదని విమర్శించారు.జాతీయ భద్రత, జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులపై సోనియాగాంధీ మాట్లాడుతూ, ఉగ్రదాడుల్లో పెద్ద సంఖ్యలో భద్రతా సిబ్బంది, పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇందుకు భిన్నంగా జమ్మూకశ్మీర్‌లో అంతా బాగుందంటూ మోదీ ప్రభుత్వం చెప్పుకొంటోందని అన్నారు. గత కొద్ది వారాలుగా ఒక్క జమ్మూ ప్రాంతంలోనే 11 ఉగ్రదాడి ఘటనలు జరిగాయన్నారు. మణిపూర్‌లోనూ పరిస్థితిలో పరిస్థితి కూడా మెరుగుపరడలేదని చెప్పారు. ప్రధాని ప్రపంచం మొత్తం తిరుగుతారే కానీ మణిపూర్ వెళ్లేందుకు, సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు మాత్రం ఇష్టపడటం లేదని విమర్శించారు.

### నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు...

మరి కొద్ది నెలల్లో నాలుగు రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయని, లోక్‌సభ ఎన్నికలో చేకూరిన బలం, సాధించిన విజయాల ప్రేరణతో మనమంతా ముందుకు వెళ్లాలని సోనియాగాంధీ పార్లమెంటు పార్టీ సమావేశంలో దిశానిర్దేశం చేశారు. మితిమీరిన ఆత్మవిశ్వాసం మాత్రం ఉండకూడదని అన్నారు. పార్టీ పనితీరు బాగుంటే లోక్‌సభ ఎన్నికల ట్రెండ్స్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతమవుతాయని తాను కచ్చితంగా చెప్పగలనని అన్నారు. జాతీయ రాజకీయాల్లో మార్పు సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్లో ఏముంటుంది దానికెందుకంత ప్రాధాన్యం




ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డు వినియోగం గణనీయంగా పెరిగింది. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రెడిట్ కార్డును కలిగి ఉంటున్నారు. దాని ద్వారా కలిగే ఆర్థిక వెసులుబాటుతో పాటు రివార్డులు, క్యాష్ బ్యాక్ లు కూడా వీటి వినియోగం పెరగడానికి దోహదం చేస్తున్నాయి. గత ఐదేళ్ల కాలంలో చెలామణీలో ఉన్న క్రెడిట్ కార్డుల సంఖ్య రెండింతలైందని ఆర్థిక సంస్థలు నివేదిస్తున్నాయి. ప్రస్తుతం దాదాపు 100 మిలియన్లకు పైగా క్రెడిట్ కార్డులు వినియోగంలో ఉన్నట్లు చెబుతున్నారు. ఎంత విస్తృతంగా క్రెడిట్ కార్డుల వినియోగం పెరుగుతుందో.. అంతే స్థాయిలో మోసాలు పెరుగుతున్నాయి. మరో వైపు క్రెడిట్ కార్డును ఎలా వాడాలో అర్థం చేసుకోలేని కొంత మంది వినియోగదారులు చేసే తప్పుల వల్ల కూడా నష్టపోవాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటువంటి ప్రమాదాల నుంచి తప్పించుకోవాలంటే.. ఉపయోగపడే ఏకైక అస్త్రం క్రెడిట్ కార్డు స్టేట్ మెంట్. ప్రతి నెలా ఆయా బ్యాంకులు వినియోగదారులకు ఈ స్టేట్ మెంట్ ను అందిస్తాయి. దీనిని సక్రమంగా చూసుకోవడం ద్వారా లోపాలను గుర్తించడంతో పాటు మోసాన్ని నిరోధించేందుకు మంచి ఆరోగ్యకరమైన ఆర్థిక ప్రొఫైల్ ను నిర్వహించడంలో మీకు సహాయపడుతుంది. ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డు స్టేట్ మెంట్లో చూసుకోవాల్సిన అంశాలు ఏమిటి? తెలుసుకుందాం రండి..క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ అంటే ఏమిటి?క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ అనేది క్రెడిట్ కార్డ్ జారీచేసేవారు అందించే నెలవారీ సారాంశం. ఇది ఆ కార్డుపై నిర్దిష్ట బిల్లింగ్ వ్యవధిలో చేసిన అన్ని లావాదేవీలను వివరిస్తుంది. ఈ పత్రం ఆర్థిక నిర్వహణకు కీలకమైనది. ఎందుకంటే కార్డ్ హోల్డర్‌లు వారి ఖర్చు అలవాట్లను అర్థం చేసుకోవడం, చెల్లింపులను ట్రాక్ చేయడం, ఏవైనా వ్యత్యాసాలు లేదా అనధికార ఛార్జీలను గుర్తించడంలో సహాయపడుతుంది.ఈ అంశాలను తనిఖీ చేయండి..క్రెడిట్ కార్డు స్టేట్ మెంట్లో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాల్సిన అంశాలు కొన్ని ఉన్నాయి. అవేంటంటే..స్టేట్‌మెంట్‌లో జాబితా చేసిన అన్ని ఛార్జీలు, లావాదేవీలను ధ్రువీకరించండి. ఏదైనా అనధికార లావాదేవీలు లేదా బిల్లింగ్ మొత్తాలలో లోపాలు ఉన్నాయా అనే విషయం గురించి తనిఖీ చేయండి.మీరు స్టేట్‌మెంట్‌లోని ప్రతి ఎంట్రీని గుర్తించండి. ఏవైనా అనుమానాస్పద లావాదేవీలు ఉంటే వాటిని బ్యాంకు అధికారులకు నివేదించండి. అది మోసాలను నిరోధించడంలో సహాయపడుతుంది.చెల్లింపు గడువు తేదీ, బకాయి కనీస మొత్తాన్ని గమనించండి. గడువు తేదీలోపు కనీసం కనిష్టాన్ని చెల్లించడం వల్ల ఆలస్య రుసుములను నివారించవచ్చు. ఇది మీ క్రెడిట్ స్కోర్‌ను నిర్వహించడంలో సహాయపడుతుంది. మీరు మీ చెల్లింపులను సకాలంలో చేసినట్లు నిర్ధారించుకోండి.మీరు విదేశాల్లో మీ కార్డ్‌ని ఉపయోగించినట్లయితే లేదా విదేశీ కరెన్సీలలో కొనుగోళ్లు చేసినట్లయితే, విదేశీ లావాదేవీల రుసుములను తనిఖీ చేయండి. అవి మీ ఖర్చులకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకోండి.వడ్డీ రేట్లు లేదా ఇతర ముఖ్యమైన అప్‌డేట్‌లలో మార్పులను ప్రకటించడానికి బ్యాంకులు తరచుగా క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ చివరిలో సందేశాల విభాగం లేదా ఫుట్‌నోట్‌లను ఉపయోగిస్తాయి. మీరు మీ స్టేట్‌మెంట్‌లో అలాంటి సందేశాలు ఏమైనా ఉన్నాయేమో చూసుకోండి.మీ క్రెడిట్ పరిమితి, అందుబాటులో ఉన్న క్రెడిట్‌పై ఓ కన్ను వే ఉంచండి. ఈ సమాచారం మీ ప్రస్తుత వినియోగ నిష్పత్తిని అర్థం చేసుకోవడంలో మీకు సహాయపడుతుంది.మీరు యుటిలిటీ బిల్లులు చెల్లించడానికి లేదా ప్రభుత్వ చెల్లింపులు చేయడానికి మీ క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించినట్లయితే, ఏవైనా సౌకర్యాల రుసుములను తనిఖీ చేయండి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com